

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,27 మే 2025

8 పేజీలు


## ప్రజా సమస్యల పరిష్కారమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

- సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు -నిర్ణీత కాల వ్యవధిలో అర్జీలు పరిష్కరించాలి
- పెరవలిలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి దుర్గేష్
- స్వయంగా అర్జీదారులతో సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి దుర్గేష్
- పీజీఆర్ఎస్ పనితీరుపై, సమస్యల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేసిన అర్జీదారులు
- అర్జీదారుల సంతృప్తే ధ్యేయంగా పనిచేయాలని మంత్రి దుర్గేష్ సూచన



**పెరవలి,మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దని, నిర్ణీత కాలవ్యవధిలో ప్రజల నుండి వచ్చిన అర్జీలనుపరిష్కరించాలని మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు సూచించారు.మే 26వ తేదీ సోమవారం పెరవలి తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్)ను మంత్రి దుర్గేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పీజీఆర్ఎస్‌కు హాజరైన అధికారుల వివరాలు, అర్జీదారుల దరఖాస్తులను పరిశీలించారు. పీజీఆర్ఎస్‌కు హాజరుకాని అధికారులు సంజాయిషీ తెలపాలని ఆదేశించారు. ఈసందర్భంగా స్వయంగా అర్జీదారులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. పీజీఆర్ఎస్ పనితీరుపై, సమస్యల పరిష్కారంపైఅర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేశారు పీజీఆర్ఎస్‌కు వచ్చిన ప్రతి అర్జీని పూర్తిస్థాయిలో పరిశీలించి అర్జీదారునికి త్వరితగతిన న్యాయం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు.

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వద్దని, ప్రతి సమస్యకు నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సంతృప్తే ధ్యేయంగాపనిచేయాలని ఈ సంద్భంగా మంత్రి దుర్గేష్ సూచించారు. పిజిఆర్ఎస్ నిర్వహణతీరు పట్లప్రజలకునమ్మకాన్ని పెంపొందించాలని, దీనికి క్షేత్ర స్థాయి అధికారులు నిరంతర సమన్వయం అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలపరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

# అర్జీలు పరిష్కారంలో శ్రద్ధ చూపాలి

- వ్యయప్రయాసల కోర్చి పిజి ఆర్ఎస్‌కు వచ్చిన వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలి
- జిల్లా స్థాయిలో 248 అర్జీలు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** వ్యయ ప్రయాసల కోర్చి పిజి ఆర్ఎస్‌కు వచ్చిన వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, ఆన్లైన్‌లో మీసేవ ద్వారా, 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా తమ సమస్యలు తెలియచేయవచ్చనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ అర్జీలను జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, డిఆర్వో టి.సీతారామ మూర్తి, సిపిఓఎల్.అప్పలకొండ,ఎస్‌డిసిలు ఎమ్ఆం ^ఆర్ ప్రేమ్‌కుమార్, టి.భాగ్యలక్ష్మి, డిఎల్‌డివోలు పి.వీణాదేవి, ఏ.స్లీవా

- తరువాయి 2లో..

## జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ

# యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పిలుపునిచ్చారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో విశాఖపట్నంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్‌ను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈయోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

రిజిస్ట్రేషన్‌ను https://yogandhra.ap.gov.in/#/home/launchoneలో చేసుకోవాలని తెలిపారు. yogandhra.ap.gov.inయాప్‌లో ఎంటర్‌అయ్యాక లాంచ్ అని వస్తుందని, లాంచ్‌ని క్లిక్

- తరువాయి 2లో..

## ఉద్యమంలా యోగాంధ్ర

# రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలి

- జేసీ రాహుల్ మీనా



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యేందుకు ప్రతి ఒక్కరు ఉద్యమంలా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్‌రాహుల్‌అన్నారు.

సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం విధాన గౌతమి సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాల అధ్యాపకులతో యోగాంధ్ర 2025 కార్యక్రమానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.. జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, పాఠశాల విద్యాశాఖ అధికారి పి.రమేష్ ఇతర అధికారులతో కలిసి హాజరై కాకినాడ జిల్లాలో యోగాంధ్ర2025 కార్యక్రమాల్లో భాగంగా చేపట్టే వివిధ కార్యక్రమాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ.. జూన్ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని

- తరువాయి 2లో..

## బాధితురాలి వద్దకే వెళ్లి

# ఫిర్యాదును స్వీకరించిన

# కాకినాడ జిల్లా ఎస్పీ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :**కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన కాకినాడ పట్టణ, గైగోల పాడుకు చెందినబాధితురాలు సలగాల లక్ష్మీకాంతమణి (80)తన ఆరోగ్య సమస్యల నేపథ్యంలో పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో వాహనం లోనే ఉండిపోయారు.

ఆమె వాహనంలో ఉన్న విషయాన్ని గమనించిన కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ తన సేవా దృక్పథాన్ని చూపుతూ పిజిఆరెస్ గది నుండి స్వయంగా జిల్లా పోలీస్ కార్యాలయం పార్కింగ్‌లో ఉన్న ఆమె వాహనం వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించి, సమస్యను అడిగి తెలుసుకున్నారు. బాధితురాలు ఫిర్యాదులో -గత నెల 30న తనకు జరిగిన అన్యాయంపై ఆమె ఫిర్యాదు చేస్తూ ఆవేదన వ్యక్తం చెయ్యగా, నిందితులపై వెంటనే చర్య తీసుకుని, ఈ సమస్యను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ ఆమెకు హామీ ఇచ్చారు.



# కడప మహానాడుకు

# తెలుగు తమ్ముళ్లు

- జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా సికె దిన్నె వద్ద ఈనెల 27, 28, 29 తేదీలలో జరిగే తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పసుపు పండగ మహానాడుకు కొత్తపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో 40 కార్లలో 200 మంది నాయకులు, కార్యకర్తలతో కలసి మహానాడుకు తరలి వెళ్లారు. కాన్వాయ్ కు బండారు జండా ఊపి ప్రారంభించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల పసుపు పండగ మహానాడుకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిమంది కార్యకర్తలు తరలి వస్తున్నారని తెలిపారు. ఈనెల 28వ తారీఖున తెలుగువారందరి ఆరాధ్య దైవం,

- తరువాయి 2లో..

# వారణాసి చిత్ర యూనిట్‌కు ఎమ్మెల్యే బండారు అభినందనలు



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** అడబాల ప్రొడక్షన్స్ నిర్మాణంలో అడబాల రాహుల్ రాయ్ దర్శకత్వంలో యూట్యూబ్లో విడుదలై విజయవంతంగా ప్రదర్శితమవుతున్న వారణాసి చిత్ర యూనిట్‌ను కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అభినందించారు. స్థానిక పట్టణంలోని ఎస్వీ రెసిడెన్సీలోని కన్వెన్షన్ హాల్లో కళాపోషకులు అరిగెల బలరామమూర్తి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమైన అంశంతో చిత్ర యూనిట్ఎంతగానో(శ్రమించి సామాజిక స్పృహను పెంపొందించిం దన్నారు. ఇటువంటి మంచి చిత్రాలు మరిన్ని సమాజంలో మంచి పరివర్తనను తీసుకుని వచ్చే దిశగా రూపొందించాలని యూనిట్కు శాసనసభ్యులు సూచించారు. జిల్లా పౌరసరఫరాల అధికారిఅడపా ఉదయభాస్కర్ మాట్లాడుతూ ప్రేక్షకులకు మంచి సందేశం ఇస్తున్న ఈ చిత్రాన్ని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ చిత్ర చిత్రీకరణ ఆద్యంతం కోనసీమలోనే చిత్రీకరించడం జరిగిందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమలోని అందాలు కూడా ఈ చిత్రం ద్వారా బాహ్య ప్రపంచానికి తెలిసేలా,దర్శకుడుప్రతిభతోపాటు నటీనటులం దరూ కూడా చాలా చక్కగా నటించి, చక్కగా చిత్రీకరించి ప్రస్తుత సమాజాన్ని పట్టి పీడిస్తున్న అంశాలలో ప్రధానమైన చిన్నారులపై మాన భంగాలు అనే అంశాన్ని సున్నితంగా అశ్లీలత లేకుండా చిత్రీకరించారని డీఎస్ఓ ప్రశంసించారు.తదనంతరంఈచిత్రంలోని ముఖ్య సన్ని వేశాలను ప్రదర్శించి, దర్శకుడు అడబాల రాహుల్ రాయిని ఘనంగా సత్కరించారు. సన్మానానికి ప్రతిస్పందన వ్యక్తపరుస్తూ దర్శకుడు అడబాల రాహుల్ రాయ్ సమాజం పట్ల ఒక నిబద్ధతతో ఈ చిత్రం తీయడం జరిగిందని, ఈ చిత్రంలో ఇచ్చిన సందేశం బాగుందని,ముద్దులై కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఈ చిత్రాన్ని తన చేతుల మీదిగా విడుదల చేశారని తెలియజేశారు. యూట్యూబ్ ఛానల్‌లో ప్రసారమవుతున్న వారణాసి చిత్రాన్ని అందరూ కూడా ఆదరించాలని సమాజానికి పిలుపునిచ్చారు.

## వెంకన్న సన్నిధిలో అడిషనల్ ఎస్పీ పూజలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని సోమవారం రాజమండ్రి అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎల్.చెంచు రెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులతో శ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిది



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో వివిధ రుగ్మతలతో బాధపడుతున్న ప్రజానీకానికి ముఖ్యమంత్రి అందిస్తున్న ఆర్థిక సహాయం ఒక వరం లాంటిదని కూటమి నాయకులు ముదునూరి వెంకట్రాజు అన్నారు.సోమవారం ఆత్రేయపురం గ్రామానికి చెందిన మండపాక సూర్య శేష వెంకట దుర్గా సత్య సుబ్బారావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ఈ సహాయాన్ని మంజూరు చేశారు. దీనికి సంబంధించిన చెక్కు ఆత్రేయపురంలో బాధితుని గృహంలో వెంకట్‌రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సీఎం సహాయ నిధి వల్ల ఎంతోమంది పేద కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయి అన్నారు. వివిధ వ్యాధులతో బాధపడుతున్నవారు సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. ఆయన వెంట కూటమి నాయకులు ముదునూరి రాంబద్ర రాజు, సురేష్ రాజు, సాగి చక్రవర్తి తదితరులు ఉన్నారు.

## ప్రజా ఫిర్యాదులకు సంతృప్తికర పరిష్కారాలు

### కమిషనర్ కేతన్ గార్గ్

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రజల నుండి వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ కేతన్ గార్గ్ సంబంధితఅధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా..మొత్తం14 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్‌కి సంబంధించి 6,రెవెన్యూకి సంబంధించి 3, టౌన్ ప్లానింగ్‌కి సంబంధించి 3, వార్డు సచివాలయాలకు సంబంధించి 1,మెప్మాకు సంబంధించి ఒకటి ఉన్నాయి. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులకు సంతృప్తికర పరిష్కారాలు అందించాలని, సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు కమిషనర్ సూచించారు. వర్షాల దృష్ట్యా ఎక్కడావీధి దీపాల సమస్య తలెత్తకుండా.. వర్షర్తను పెంచవలసిందిగా ఎలక్ట్రికల్ అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ సోమవారం వచ్చిన అర్జీలు శనివారం నాటికల్లా క్లోజ్ అయ్యేలా.. ఆయా విభాగాలహెచ్ఓడీలు చొరవ చూపాలన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ..ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎంతగానో దోహదపడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలోఅడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ,ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# తెలుగువారి గుండె చప్పుడు నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ

**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** తెలుగువారి గుండె చప్పుడు నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ పేర్కొన్నారు.ఈనెల 27,28,29 తేదీలలో కడపలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పయనమయ్యారు. సోమవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి 2 బస్సులు, 10 కార్లలో సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు మహానాడు సభకు బయలుదేరారు. ఈ వాహనాలను కటకంశెట్టి బాబి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కటకంశెట్టి బాబి మాట్లాడుతూ తెలుగువారి గుండె చప్పుడు నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఆనాడు అన్న నందమూరి తారక రామారావు ప్రతిఒక్కరికీ "కూడు, గూడు, గుడ్డ" ఉండాలనే సంకల్పంతో పార్టీని ప్రారంభించడం జరిగిందని, నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో పార్టీని సమర్ధవంతంగా నడిపించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహానాడు కార్యక్రమం ద్వారా పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసే దిశగా కార్యచరణ రూపొందించడంతో పాటు భవిష్యత్ ప్రణాళిక సిద్ధం చేయడం



జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాందేవు సీతయ్య దొర, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్ గౌడ్, కంజు నెహ్రూ, నురుకుర్తి వెంకటేశ్వరరావు, కాకర్లపల్లి చలపతిరావు, ఏటుకూరి నాగమణి, ముమ్మిడి పుష్పలత,చోడిశెట్టి కృష్ణ, సవరపు సత్తిబాబు, మార్కండేయులు, ధవులూరు కృష్ణకాంత్, లోవరాజు,చిట్టిబాబు, కారుకొండ శ్రీనివాస్, గరికిన రమణ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీలు పరిష్కారంలో శ్రద్ధ చూపాలి

మొదటిపేజీ తరువాయి

రెడ్డిలతో కలసి స్వీకరించారు. ఈరోజు స్వీకరించిన 248 అర్జీలలో రెవిన్యూ 163 , పంచాయతీ రాజ్ 19, పోలీస్ 11, ఇతర శాఖలకి చెందిన 55 అర్జీలను స్వీకరించారు.

## జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

చేస్తేలాగిన్, రిజిస్ట్రేషన్ వస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ మీద క్లిక్ చేస్తే ట్రైనర్ రిజిస్టర్, సిటిజన్ రిజిస్టర్ అని వస్తుంది, సిటిజన్ రిజిస్టర్ మీద క్లిక్ చేసి పేరు, మొబైల్ నెంబర్, ఆధార్ కార్డ్, జెండర్, డేట్ ఆఫ్ బర్త్, కమ్యూనికేషన్ అడ్రస్, పూర్తి వివరాలు నమోదు చేసిన తర్వాత ఓటిపి మీద క్లిక్ చేస్తే మొబైల్ నెంబర్‌కి ఓటిపి వస్తుంది, ఓటిపిని ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుంది. అలాగే యోగాంధ్ర క్యూఆర్ కోడ్‌ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పెద్దఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని కాకినాడ జిల్లా కలెక్టర్ సూచించారు.

# ఉద్యమంలా యోగాంధ్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి

పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో యోగాంధ్రా పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుంచి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నిర్వహిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి ఉద్యమంలా ప్రతి ఒక్కరు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, జూనియర్ కళాశాల లెక్చరర్లను కోరారు. యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా కాకినాడలో జూన్ 7న ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల అధ్యాపకులతో ప్రత్యేక యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా అధికార యంత్రం ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యోగాను తమ దయనందిన జీవితాల్లో భాగంగా చేసుకుంటే మనం రోజువారీ పనుల్లో ఉత్సాహంగా ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. 7వ తేదీన జరిగే యోగా కార్యక్రమంలో ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల లెక్చరర్లు తప్పనిసరిగా పాల్గొని యోగాపై మక్కువను పెంపొందించు కోవాలని జేసీ తెలిపారు. డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుందన్నారు. యోగాంధ్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా సులభతరమని ఆయన వివరించారు. కేవలం ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్లు మాత్రమే కాకుండా తమ కుటుంబాల్లోని వ్యక్తులతోనూ, 8వ తరగతి అంతకంటే ఎక్కువ చదివిన విద్యార్థులతో కూడా రిజిస్ట్రేషన్ చేయించ వచ్చుని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్‌కోసంhttps://yogandhra. ap.gov.in /#/home/ launchone, yogandhra.ap.gov.in లింక్ క్లిక్ చేయడం ద్వారా యోగ ఆంధ్ర రిజిస్ట్రేషన్ పూర్తి చేయవచ్చని ఆయన వివరించారు. సమావేశంలో ఆయుష్ వైద్య అధికారులు, హెచ్ సెక్షన్ విభాగ అధిపతి ఎం.జగన్నాథం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాలలు లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

# కడప మహానాడుకు తెలుగు తమ్ముళ్లు

మొదటిపేజీ తరువాయి

యుగపురుషుడు, మహనీయులు నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా మహానాడు నందు ఘన నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. వారితో పాటు ఆకుల రామకృష్ణ, ధర్నా రామకృష్ణ, పిచ్చెట్టి చిన్నారావు, ముత్యాల బాబ్జి, గుత్తుల పట్టాభి రామారావు, కొప్పిశెట్టి ప్రసాద్, దాట్ల రాకేష్ వర్మ, భావన శ్రీనివాస్, సాధన శ్రీనివాస్, చిన్నకేవి కాసూ రెడ్డి తదితరులు కార్యకర్తలు, ఐటిడిపి టీం కలిసి తరలివెళ్లారు.

# పచ్చదనానికి పరి"రక్షణ"



-మొక్కలు, వృక్షాలకు జియోట్యాగింగ్
-వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ

రాజానగరం, మేజర్ న్యూస్ : ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో పచ్చదనానికి పరిరక్షణ చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే రికార్డు స్థాయిలో 2022 మొక్కలకు, వృక్షాలకు జియోట్యాగింగ్ చేసామని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ తెలిపారు. సోమవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జియోట్యాగింగ్ చేసిన మొక్కలు, వృక్షాలను వీసీ పరిశీలించి వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ 96 ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతికి నెలవుగా ఉండే ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మొక్కలను, వృక్షాలను పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతో ఉందని అన్నారు. మానవుల ఆరోగ్య పరిస్థితులను వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించినట్లు మొక్కలు, వృక్షాల పరిస్థితులను సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పర్యవేక్షిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఆదికవి నన్నయ యూనివర్సిటీ బోటనీ విభాగం సహకారంతో విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని మొక్కలు, వృక్షాలకు జియోట్యాగింగ్ చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రికార్డు స్థాయిలో 2022 మొక్కలకు, చెట్లకు జియోట్యాగింగ్ చేసామని తెలిపారు. ప్రాంగణంలో మొత్తంలో ఎన్ని రకాల మొక్కలు ఉన్నాయి, ఏ ఏ జాతుల జాతుల సంఖ్య ఎంత ఉంది, అరుదైన జాతుల వివరాలు ఇలా అనేక అంశాలు జియోట్యాగింగ్ ద్వారా తెలుస్తుందన్నారు. అంతరించిపోతున్న అడవి నాభి, గుమ్మడి తీగ మొక్క, మారేడు, తెల్ల తీగ, ఇరుగుడు చెట్టు, పొడపత్రి వంటి జాతులను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో గుర్తించామన్నారు. 2022 రకాల మొక్కలను, చెట్లను బోటనీ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు జియో ట్యాగింగ్ చేసారని, వీటిలో 236 రకాలు ఉండగా 62 కుటుంబాలకు చెందిన 182 జాతుల మొక్కలు, చెట్లు గుర్తించామని చెప్పారు. జియో ట్యాగింగ్ ద్వారా చనిపోయినా, ఎవరైనా కొట్టివేసినా ఆ వివరాలు తెలుస్తాయని, వాటి స్థానంలో కొత్తవి నాటడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో అన్ని మొక్కలు, వృక్షాలకు జియోట్యాగింగ్ చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. విశ్వవిద్యాలయాల్లో ఇంత పెద్ద స్థాయిలో మొక్కలకు, వృక్షాలకు జియోట్యాగింగ్ చేసిన ఘనత ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికే దక్కుతుందన్నారు. విశ్వవిద్యాలయాన్ని పచ్చని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దాలనే తన సంకల్పానికి సహకారం అందిస్తున్న వృక్ష శాస్త్ర విభాగానికి అభినందనలు తెలిపారు.

## రాజవొమ్మంగి నుండి వైయస్సార్ కడపకుతరలి వెళ్ళిన పసుపు సైన్యం

-మూడు రోజుల పాటు కడపలో మహానాడు




రాజవొమ్మంగి, మేజర్న్యూస్ : తూర్పు ఏజెన్సీ ప్రాంతమైనరాజవొమ్మంగి మండలం నుండివైయస్సార్ కడప జిల్లాలో మూడు రోజులపాటు జరుగనున్న మహానాడుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు పయనమై సోమవారం బస్సులలో తరలి వెళ్లారు. బడదనాంపల్లి, శరభవరం, లబ్బర్తి, దూసరపాము, వట్టిగడ్డ, జడ్డంగి, వనక రాయి, చెరువు కొమ్ము పాలెం, వాతంగి, వంచంగి, మారేడు బాక, అమ్మిరేకుల తదితర గ్రామాలు నుండి టిడిపి పార్టీ శ్రేణులు పయన మై వైయస్సార్ కడప లో టిడిపి నిర్వహించనున్నమహానాడు కు వెళ్లారు. సీనియర్ నాయకులు దంతలూరి శివరామచంద్ర రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, మండలటిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు గణజాల తాతారావు, బారంగి అనుదీప్, ముప్పన మోహన్ కుమార్,సుందరం, కోపూరి రత్నం, వాసం శెట్టి గంగ దర్ , నక్క రాజు, అద్దెపల్లి చిన్నా రావు,చెక్క లోవరాజు, వరదా సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## అధికారులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలి - చైర్పర్సన్



పెద్దాపురంరూరల్, మేజర్న్యూస్ : అధికారులు అభివృద్ధిపై దృష్టిపెట్టాలని మున్సిపల్ చైర్పర్సన్ బొద్దు తులసి మంగతాయారు సూచించారు. సోమవారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కమీషనర్ కె.శ్రీకాంత్రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్పర్సన్ బొద్దు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ బొద్దు తులసి మంగతాయారు, వైస్చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ లు మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు త్రాగునీరు, వీధిలైట్లు, పారిశుధ్యంపై దృష్టిపెట్టాలని, తెలిపారు. కౌన్సిలర్ విడదాసరి రాజా మాట్లాడుతూ అమృత్ 2.0లో భాగంగా చెరువులు అభివృద్ధి, త్రాగునీరు ఏర్పాట్లుపై ప్రశ్నించారు. శ్మశానవాటికలో గోడ పడిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, దానిపై వెంటనే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ మున్సిపాల్టీ అభివృద్ధిపై నూతనంగా విధులలో చేరిన కమీషనర్ శ్రీకాంత్రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అలాగే ఆయన మాట్లాడుతూ మెయిన్రోడ్డు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంపై దృష్టి పెట్టాలని, మున్సిపల్ కార్యాలయం, సచివాలయాలు, పురపాలక సంఘ బోర్లు వద్ద సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయాలని, తద్వారా మున్సిపాల్టీకి ఖర్చు తగ్గుతుందని, ఆయన తెలిపారు. కౌన్సిలర్ గోకేడ అప్పారావు మాట్లాడుతూ తన వార్డులో త్రాగునీరు బోర్ పాడై 21 రోజులయిందని, ఇప్పటివరకు త్రాగునీరు లేక నాలుగు వార్డుల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, దానిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరగా, మున్సిపల్ కమీషనర్ వెంటనే స్పందిస్తూ త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బోర్ను వెంటనే రిపేర్ చేయించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. 2వ వార్డు కౌన్సిలర్ ఆకుల కృష్ణ బాపూజీ మాట్లాడుతూ శతాబ్ది పార్కులో వసతులు అధ్వాన్నంగా ఉన్నాయని, దానిపై పూర్తి దృష్టి సారించాలని, టిడ్కో ఇళ్ళను కూడా పూర్తి స్థాయిలో లబ్దిదారులకు అందేలా దృష్టి పెట్టాలని కమీషనర్ను కోరారు. కౌన్సిలర్ త్సలికి సత్యభాస్కరరావు మాట్లాడుతూ త్రాగునీరు, పారిశుద్యం, వీధిలైట్లుపై ప్రత్యేక శ్రద్ద చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్చైర్పర్సన్ కనకాల మహాలక్ష్మీ, మున్సిపల్ డిఇ ప్రకాశరావు, మున్సిపల్ టిపిఓ చింతా ఫణికుమార్, ఏఇలు ఉమా మహేశ్వరి, జాన్ మోజెస్, ఉమామహేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, ఆర్ఐ గంగాధర రామారావు, అకౌంటెంట్ సుభాషిని, కౌన్సిలర్ గుమస్తా అత్తిలి వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి

– కమీషనర్ శ్రీకాంత్రెడ్డి



పెద్దాపురం,రూరల్, మేజర్న్యూస్ : యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్రెడ్డి అన్నారు. సోమవారం అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి ఆదేశాల మేరకు పెద్దాపురం పట్టణంలోని స్థానిక పాశిల వారి వీధిలో గల వెలమ కమ్యూనిటీ హాలు నందు యోగా శిక్షణా తరగతుల కార్యక్రమం కమీషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబురాజు పాల్గొని మాట్లాడుతూ యోగా శిక్షణా కార్యక్రమం ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టిపిఓ చింతా ఫణికుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, ఆర్ఐ గంగాధర రామారావు, అత్తిలి వీర్రాజు, మెప్మా సిఎంఎం జి.భ్రమరాంబ, సచివాలయ అడ్మిన్లు, సచివాలయ సిబ్బంది, సిఓలు, ఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 4 అర్జీలు



పెద్దాపురం, రూరల్, మేజర్న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 4 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, ఎ.ఎస్.డబ్ల్యూ.ఓ వాణి, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజన్లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట నియోజవర్గం నుండి కడప మహానాడుకు బయలుదేరిన టిడిపి ప్రతినిధులు

-జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సతీమణి కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి



జగ్గంపేట,మేజర్న్యూస్ : కడపలో ఈనెల 27, 28, 29 తేదీలలో జరుగుతున్న తెలుగు దేశం పార్టీ పసుపు పండగ మహానాడు 2025 కు జగ్గంపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో 200 మంది ప్రతినిధులు జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి బస్సులలో బయలుదేరి వెళ్లారు.ఈ బస్సులకు జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కడప మహానాడుకు జగ్గంపేట నియోజకవర్గం నుండి బస్సులలో ప్రతినిధులు బయలుదేరి వెళ్తున్నామని తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని మహానాడుకు నాలుగు మండలాల నుంచి ప్రతినిధులు వెళ్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహన్ రావు, చదరం చంటిబాబు, అడపా భరత్, జీను మణిబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, రేఖ బుల్లి రాజు, పాలకుర్తి ఆదినారాయణ దాపర్తి సీతారామయ్య, కంచుమర్తి రాఘవ, మండపాక అప్పన్న దొర, నవమాటి ఆనంద్, ఉప్పలపాటి బుల్లి అబ్బులు, మహిళా శక్తి కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో టిడిపి ప్రతినిధులు తరలి వెళ్లారు.

# ఆంధ్రా యూనివర్శిటీలో 'ఆదిత్య' విద్యార్థుల ర్యాంకుల మయం



కాకినాడ,మేజర్‌న్యూస్ : యూనివర్శిటీ ర్యాంకులైనా, కేంపస్ ప్లేస్‌మెంట్స్ అయినా ఆదిత్య విద్యార్థులే రారాజు అని మరొకసారి నిరూపించారు. ఆదిత్య ఫైనల్ ఇయర్ డిగ్రీ విద్యార్థులు, విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీ డిగ్రీ కోర్సు వివిధ విభాగాలలో యూనివర్శిటీ ఫలితాలలో 1, 2, 3 ర్యాంక్‌లను మొత్తం 12 ర్యాంకులను ఆదిత్య డిగ్రీ విద్యార్థులే కైవసం చేసుకున్నారు. బి.సి.ఏ.విభాగం నుండి దున్నా ధనలక్ష్మి 1వ ర్యాంక్ (9.53 సిజిపిఏ), అమ్‌జూర్ పావని 2వ ర్యాంక్ (9.51 సిజిపిఏ), పెన్‌మత్స క్యాత్రీ 2వ ర్యాంక్ (9.51 సిజిపిఏ), బొడుపు శిరీష 3వ ర్యాంక్ (9.50 సిజిపిఏ), గంగు రిపిక 3వ ర్యాంక్ (9.50 సిజిపిఏ)ను మొదటి మూడు స్థానాలు ఆదిత్య డిగ్రీ బిసిఏ విద్యార్థులు కైవసం చేసుకోగా, బిబిఏ విభాగం నుండి కోరిపోలు మహిత 2వ ర్యాంకు (9.04 సిజిపిఏ), వానపల్లి మౌనిక 3వ ర్యాంక్ (9.1 సిజిపిఏ), గుండ్రు వెంకటసాయి కీర్తి 3వ ర్యాంక్ (9.0 సిజిపిఏ), బి.ఎస్‌సి. విభాగం నుండి మండల యమున 1వ ర్యాంక్ (9.74 సిజిపిఏ), సత్తి మోనిక విషాల్ 3వ ర్యాంక్ (9.72 సిజిపిఏ), బి.కామ్ విభాగం నుండి పల్లేటి పల్లవి 3వ ర్యాంక్ (8.96 సిజిపిఏ), ప్రిసింగ్ హరిప్రియ 2వ ర్యాంక్ (8.96 సిజిపిఏ) మొత్తంగా బిసిఏ విభాగంలో 5 ర్యాంక్‌లు, బిబిఏ విభాగంలో 3 ర్యాంకులు, బిఎస్‌సి విభాగంలో 2 ర్యాంకులు, బి.కామ్ విభాగంలో 2 ర్యాంకులు కైవసం చేసుకున్నారు.యూనివర్శిటీ పరీక్షల్లో అత్యధిక ర్యాంకులను సాధించిన ఆదిత్య డిగ్రీ విద్యార్థులను ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్. ధనంజయ రావు అభినందనలు తెలియజేసారు. యూనివర్శిటీ పరీక్షలలో అత్యధిక ఉత్తీర్ణత సాధించడంతోపాటు మొదటి 3 ర్యాంకులు కూడా ఆదిత్య విద్యార్థుల కైవసం అయినందున ఆదిత్య డిగ్రీ కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలు ఉన్నతమైన విద్యాప్రమాణాలు, అధ్యాపకుల యొక్క కార్యదక్షతను కొనియాడారు. ఆంధ్రా యూనివర్శిటీ పరీక్షలలో విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించడంతమయూనివర్శిటీ గర్వకారణమని తెలియజేసారు.ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి యూనివర్శిటీ ర్యాంక్‌లతో మరియొకసారి తమ విద్యార్థుల సత్తా చాటినందుకు విద్యార్థులను కొనియాడారు. ఆదిత్య డిగ్రీ & పిజి కళాశాలల సెక్రటరీ డాక్టర్ సుగుణ రెడ్డి గార్ని డిగ్రీ విద్యార్థులు యూనివర్శిటీ పరీక్షలలో అత్యధిక ఉత్తీర్ణతతోపాటు మొత్తం 12 ర్యాంకులు కూడా ఆదిత్య విద్యార్థులకే వచ్చినందుకు అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపకబృందాన్ని కొనియాడారు.ఆదిత్య డిగ్రీ కళాశాల సెక్రటరీ డాక్టర్ సుగుణా రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థుల యూనివర్శిటీ ర్యాంక్‌లలో ఎక్కువ ర్యాంకులతోపాటు అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. 2024-25 విద్యాసంవత్సరంలో ఇప్పటివరకు 15120 కేంపస్ ప్లేస్‌మెంట్స్ కైవసం చేసుకోవడమే కాకుండా విద్యాప్రమాణాలలో కూడా మొదటి స్థానాలలో నిలిచినందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలియజేస్తూ ప్రిన్సిపాల్స్‌కు, అధ్యాపకులకు ప్రశంసలు తెలియజేసారు.

# భారీ వర్షాలు..అధికారుల అప్రమత్తంగా ఉండాలి


– కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా



**కాకినాడ, మేజర్ న్యూస్** : అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం ఉన్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వివేకానంద సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మే 27వ తేదీ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల యాజమాన్య సంస్థ తెలియజేసిందని, ఈ నేపథ్యంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసిల్దార్ లు, ప్రత్యేక అధికారులు అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అల్పపీడన ప్రభావంతో 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే అవకాశం ఉందని, పలుచోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించిన దృష్ట్యా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అన్ని మండలాలు డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సంబంధిత శాఖల తుపాను ముందు తీసుకోవలసిన చర్యలు, తుపాను సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల తమ శాఖలు సమీక్షించుకొని సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఇటువంటి విపత్తు సంభవించిన ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా, అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకట్రావు , హౌసింగ్ పీడీ ఎన్.వి.వి. సత్యనారాయణ, సిపిఓ త్రినాథ్, ఆస్పత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీధర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 21 వరకు వివిధ వర్గాల, శాఖల వారితో యోగాంధ్ర కార్యక్రమం షెడ్యూల్

**-రోజు వారి ప్రణాళికలతో రూట్ మ్యాప్ సిద్ధం**
**-జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న యోగాంధ్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ వర్గాల ప్రజలతో రోజు వారీ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ పి. ప్రశాంతి తెలియచేశారు.అదే విధంగా ఒక ప్రత్యేక రోజున మీడియా ప్రతినిధుల తో యోగాంధ్ర కార్యక్రమం రూపకల్పన చెయ్యనున్నట్లు తెలిపారు. తేదీల వారిగా ఒక్కో రంగం వారితో.. మేనెలలో 26న యోగా కేంద్రాల వారితో,27జైళ్లలో, 28న అంగన్వాడీ, ఆరోగ్యకార్యకర్తలతో, 29న రైతులతో, 30న వైద్యాధికారులతో, 31న పోలీసులు, సైనికాధికారులు, విశ్రాంత ఆర్మీ ఉద్యోగులతో,జూన్ నెలలో 1న కుటుంబ సభ్యులతో , 2న ఆటో, లారీ అసోసియేషన్లతో, 3న మత్స్యకారులతో, 4నగిరిజనులు,5న ఆశ,ఏఎన్ ఎంలు, 6న స్వచ్ఛంద సంస్థలు, 7న ఉపాధ్యాయులతో, 8న వృద్ధులతో, 9న కళాకారులు, యువజన సంఘాలు, 10న ఉపాధి హామీ పనివారితో, 11న బ్యాంకు ఉద్యోగులు, వ్యాపారులు, వీధి వ్యాపారులు, 12న కార్మికులతో, 13న ఉపాధ్యాయులు, విద్యార్థులతో, 14న దివ్యాంగులు, 15న సెలబ్రిటీలు, 16న గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు, 17న పారిశుధ్య కార్మికులు, 18న ఇంజినీరింగ్ విద్యార్థులు, 19నక్రీడాకారులు, క్రీడాసంఘాలు, 20న స్వయం సహాయక సంఘాల మహిళలతో యోగాకార్యక్రమాలు నిర్వహించను న్నారు. 21న విశాఖలో జరిగే యోగా దినో త్సవం సందర్భంగా అదేరోజు జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలు,సామాజిక సేవా సంస్థలనూ భాగస్వాములను చేస్తూ యోగ అభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ఐక్యూ నుంచి ఐక్యూ నియో10 లాంచ్

**కాకినాడ, మేజర్ న్యూస్** : హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ తన లేటెస్ట్ పవర్ హౌస్ ఐక్యూ నియో 10ను లాంచ్ చేసింది. యువ నిపుణుల నుండి భారీ పనితీరు వినియోగదారుల వరకు యువత కోసం రూపొందించబడింది. ఇది దాని మార్గదర్శక డ్యూయల్-చిప్ ఆర్కిటెక్చర్, మెరుగైన శీతలీకరణ వ్యవస్థ మరియు మొదటి ఆవిష్కరణలతో ఈ విభాగంలో కొత్త బెంచ్‌మార్కును సెట్ చేస్తుంది. ఐక్యూ నియో10 భారతదేశపు మొట్టమొదటి స్నాప్‌డ్రాగన్ 8ఎస్ జెన్ 4 చిప్‌సెట్‌తో వస్తుంది మరియు శక్తివంతమైన 7000 ఎంఏహెచ్ బ్యాటరీని స్లిమ్ డిజైన్‌లో ఏకీకృతం చేస్తుంది.

ఐక్యూ నియో10 8+128జిబి వేరియంట్ ధర రూ.31,999 (నికర ప్రభావవంతమైన ధర: రూ 29,999), 8+256జిబి వేరియంట్ ధర రూ.33,999 (నికర ప్రభావవంతమైన ధర:రూ.31,999), 12+256జిబి వేరియంట్ ధర రూ. 35,999 (నికర ప్రభావవంతమైన ధర: రూ.33,999), మరియు 16+512జిబి వేరియంట్ ధర రూ.40,999 (నికర ప్రభావవంతమైన ధర: రూ.38,999). ఇది ఇన్ఫెర్నో రెడ్ మరియు టైటానియం క్రోమ్ అనే రెండు రంగులలో లభిస్తుంది. అదనంగా, ఐక్యూ నియో 10 ప్రీ-బుకింగ్ కోసం అందుబాటులో ఉంది మరియు జూన్ 3, మధ్యాహ్నం 12 గంటల నుండి ఐక్యూ ఈస్టోర్ మరియు అమెజాన్‌లో అమ్మకం ప్రారంభమవుతుంది. ఈ ఐక్యూ నియో 10ను ప్రీ-బుక్ చేసుకునే కస్టమర్లు ఉచిత ఐక్యూ టిడబ్ల్యూఎస్ 1ఈ ని అందుకుంటారు.

# గంగా హారతి దర్శనం పుణ్యప్రదం

**– వారణాసి రవికుమార్**



**కాకినాడ, మేజర్ న్యూస్** : గంగా హారతి దర్శించుకోవడం ద్వారా సకల పాపాలనుండి రక్షించబడుతారని ప్రముఖ జ్యోతిష్య పండితులు, ఎన్ఎఫ్‌సిఎల్ విశ్రాంత అధికారి వారణాసి రవికుమార్ అన్నారు. మాస శివరాత్రి సందర్భంగా స్థానిక సర్పవరంలో భవానీ సమేత నీలకంఠేశ్వర్ ఆలయ సమీపాన ఉన్న నారద సరోవర్‌లో 175 గంగా హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

తొలుత ఎన్ఎఫ్‌సిఎల్ విశ్రాంత అధికారి మూర్తి స్వాగతం పలుకుతూ ప్రతి మాసం క్రమం తప్పకుండా మాస శివరాత్రి రోజున గంగా అమ్మవారికి శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ అర్చకులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.

అనంతరం గంగా హారతి కార్యక్రమాన్ని భక్తుల సమక్షంలో నిర్వహించారు. ఆ సమయంలో అంతర్జాతీయ గాయని సూర్యకుమారిచే భక్తి గీతాలను ఆలపించారు. భక్తులచే శివ నామస్మరణతో ఆలయ ప్రాంగణం అంతా మారుమోగింది. ఎన్ఎఫ్‌సిఎల్ విశ్రాంత ఉద్యోగులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం



కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన తరగతులు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయులు బి.సూర్య నారాయణ జనరల్ నాలెడ్జ్ పై క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ మరియు దేశ రాజధానులు, దేశ నాయకుల ఫోటోలు గుర్తించడం వంటి అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ క్విజ్ పోటీలలో గెలుపొందిన గ్రూపులకు విశ్రాంత ఉపాధ్యాయులు బి.సూర్యనారాయణ స్వయంగా బహుమతులు కొనుగోలు చేసి విద్యార్థులకు అందజేయడం జరిగినది. తదుపరి విద్యార్థిని, విద్యార్థులచే పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథాలయ అధికారి కె.కిషోర్, జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది ఎస్.రాజు, ఎ.వి.ఎస్.నాగేంద్ర కుమార్, జి.దుర్గా ప్రసాద్, వి.అరుణ, కె.ప్రియదర్శిని మరియు స్థానిక పాఠశాలల విద్యార్థినీవిద్యార్థులు 64 మంది పాల్గొనడం జరిగినది.

# “మన ఆరోగ్యం - మన బాధ్యత”



-“యోగాంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనాలి
-యోగా దినచర్యలో భాగం కావాలి
-మనతో పాటు నలుగురు యోగంధ్రలో పాలుపంచుకోవాలి
-మే 26 నుండి జూన్ 20వ తారీకు వరకు ఇదే వేదికలో ప్రతిరోజు యోగాభ్యాస తరగతులు
-25 రోజులు పాటు ప్రతిరోజు ఉదయం 6 గంటలకు యోగా శిక్షణ కార్యక్రమం ప్రారంభం
-జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జూన్ 21వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం లో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు విజయవంతం చేయడానికి అన్ని వర్గాల ప్రజలు యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉదయం స్థానిక ఆర్ట్స్ కళాశాల సమీపంలోని గ్రాండ్ ట్రంక్ రోడ్డు మార్గంలో అత్యంత వేడుకగా ప్రారంభమైన యోగాంధ్ర యోగ అభ్యాస జిల్లా స్థాయి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు మాట్లాడుతూ, యోగాంధ్ర కార్యక్రమం ను అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతినిత్యం ప్రజలు యోగ సాధనలో పాల్గొని యోగాభ్యాసం చేయవలసినదిగా ఆయన కోరారు. మనం, మనతో పాటు మరో నలుగురు స్వచ్ఛందంగా యోగంధ్ర లో భాగస్వామ్యం కావాలన్నారు. వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల నుంచి వయోవృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయవచ్చని పేర్కొన్నారు. ప్రతినిత్యం ఉదయాన యోగ సాధన చేయడం వలన శారీరక రుగ్మతలను నివారించవచ్చని, శరీరం ఎంతో ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఇది ఒక ప్రభుత్వ కార్యక్రమం లా కాకుండా ప్రజలందరూ స్వచ్ఛందంగా కుటుంబ సమేతంగా పాల్గొని యోగ సాధన చేసి తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాల్సిందిగా పిలుపు ఇచ్చారు. మే 26 నుండి జూన్ 20వ తారీకు వరకు ఇదే ప్రదేశంలో ప్రతిరోజు యోగాభ్యాస తరగతులు నిర్వహించడం జరుగతుందని వెల్లడించారు. జూన్ 21వ తేదీన విశాఖపట్నం నందు నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా నుంచిశిక్షణ పొందిన ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు. పేర్లు నమోదు చేసుకుని, రాష్ట్ర, జిల్లా, డివిజన్,మండల, సచివాలయం స్థాయిలో నిర్వహించే యోగాంధ్రలో పాల్గొనాలని సూచించారు.

యోగ గురువు నాగేశ్వరరావు దిశా నిర్దేశంలో ప్రతీ ఒక్కరూ ఉత్సాహం గా పాల్గొని వివిధ యోగాసానాలను సాధన చేశారు. జిల్లా యంత్రాంగం, జిల్లా ఆయుష్ శాఖ, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జిల్లా ఆయుష్ అధికారి డాక్టర్ కె రమేష్, ఆయుష్ శాఖ జిల్లా యోగాంధ్ర సమన్వయకర్త పి.కేజియా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె . భాస్కర రెడ్డి, జిల్లా అధికారులు ఎస్. మాధవరావు , ఎస్ సుభాషిణి , ఎస్కే సబ్నం , ఆర్ఎంసి అధికారులు, యోగాభ్యాసకులు, విద్యార్థులు, నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుంది

-పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వంగా గీత విశ్వనాథ్
-వంగా గీతను మర్యాదపూర్వకంగా కలిసిన పార్టీ సెక్రెటరీ కారే శ్రీనివాస్



**పిఠాపురం,మేజర్న్యూస్ :** పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పదవులలో ఉన్నవారు వైఎస్ఆర్సిపి బలోపేతానికి మరింతగా కృషి చేయాలని వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వంగా గీత పిలుపునిచ్చారు. వైఎస్ఆర్సిపి సెక్రెటరీగా నియమితులైన కారె శ్రీనివాస్ స్థానిక పార్టీ కార్యాలయంలో వంగా గీతను మర్యాద పూర్వకంగా తెలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, వివిధ పదవులలో ఉన్నవారు కష్టపడి పని చేయాలన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి, అధినేత జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. పార్టీ సెక్రటరీగా నియమితులైన కారె శ్రీనివాస్ మాట్లాడుతూ... రానున్న రోజుల్లో వైస్సార్సీపీ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో సందడిగా ‘గంగాలమ్మ’ పండగలు







రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో గంగాలమ్మ గ్రామదేవత పండుగలు గిరిజనులు సందడిగా నిర్వహిస్తున్నారు. ఏటా ఏప్రిల్, మే మాసాల్లో గంగాలమ్మ పండుగలు గిరిజనులు వారి సంప్రదాయాలు ప్రకారం ఘనంగా చేస్తారు. రంపచోడవరం రెడ్డిపేటలో మాతృశ్రీ గంగాలమ్మ గ్రామ దేవత పండుగ గత వారం రోజులుగా గిరిజనులు జరుపుతున్నారు. కాగా ఈనెల 27వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు గంగాలమ్మ పండుగ సందర్భంగా గిరిజనులు గంగాలమ్మకు పసుపు కుంకాలు ఇచ్చుకోవడం, మొక్కుబడులు తీర్చుకుంటారు. అలాగే 28వ తేది బుధవారం గ్రామోత్సవం జరుగుతుందని గంగాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు సంకురు సత్యనారాయణరెడ్డి, కోండ్ల రాజారెడ్డి, ముర్ల బాలురెడ్డి, సంకురు చిరంజీవి రెడ్డి, కలుముల వెంకటరెడ్డి, పూజారి ముర్ల కొమ్ముడు, పొట్టి రెడ్డి తెలియజేశారు. గత మంగళవారం శుద్ధి కార్యక్రమం మొదలుపెట్టి అదేరోజు ఈత ఆకులతో పందిరేసి దాంట్లో గంగాలమ్మను మట్టి కుండ, గరగలు రూపంలో పెట్టి పూజిస్తారు. గరగలు మట్టికుండ వారం రోజులు ఊరేగింపుగా ఇంటింటికి తిరుగుతాయి. ఆ తరువాత ఈ వారం పండుగ చేసుకుంటారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి పసుపు కుంకాలు, మొక్కుబడును తీర్చుకుంటారు. మొదట గిరిజన పెద్దలు ఉమ్మడి మేకను బలిస్తారు. తరువాత పండగ ప్రారంభం అవుతుంది. గంగాలమ్మ తల్లిని ఇంటి ఆడపడుచుగా భావించి గిరిజనులు ఈ కార్యక్రమం చేస్తారు. బుధవారం అమ్మవారి గ్రామోత్సవం కార్యక్రమం చేస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అమ్మవారు ఊరేగింపు ఉంటుంది. ఏటా గిరిజన గ్రామాల్లో గంగాలమ్మ గ్రామదేవత పండుగలు 9 రోజులు పాటు గిరిజనులు సంప్రదాయబద్ధంగా పలు కార్యక్రమాలు చేస్తారు. గంగాలమ్మ ఆలయాలు వద్ద బాణసంచా పేల్చడం, విద్యుత్ దీపాల అలంకరణ, గిరిజన నృత్యాలతో గిరిజనులు గంగాలమ్మ పండుగలు సందడిగా నిర్వహిస్తారు.

## యల్లపు వీరబాబును పరామర్శించిన జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం కాండ్రేగుల గ్రామానికి చెందిన యల్లపు వీరబాబు జగ్గంపేట కార్తికేయ హాస్పిటల్లో 24 గంటల నొప్పికి ఆపరేషన్ చేయించుకుని ఆస్పత్రిలో ఉన్నారని తెలిసి సోమవారం కార్తికేయ హాస్పిటల్కి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రిలో డాక్టర్స్ ను కోరారు. పరామర్శించిన వారిలో గంధం శ్రీనివాస్, మాదారపు వీరబాబు, నాగబోయిన శివ, చిక్కాల భగవాన్, రేవూరి శ్రీను ఇతరులు పాల్గొన్నారు.

## జన సైనికుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి దుర్గేష్



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం, తీపర్రు గ్రామానికి చెందిన కుంపట్ల పెద్ద వీరన్న అనే జనసైనికుడు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు అని విషయం తెలియగానే మే 26వ తేదీ సోమవారం రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పెరవలి మండలం తీపర్రు గ్రామానికి వచ్చి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన వీరన్న భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. జనసేన సిద్ధాంతాల పట్ల అంకిత భావంతో ఉన్న వారిని కోల్పోవడం బాధాకరం అని వీరన్న ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్. ఈ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ వెంట జనసేన నాయకులు ప్రత్తిపాటి ప్రసాద్ కుమార్, కర్రీ ఆంజనేయులు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కాంపెయిన్ పై సమీక్ష నిర్వహించిన ఎంపిడిఓ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కాంపెయిన్-2025 మండలంలో అమలు పై కార్యదర్శులతో సమావేశం లో సమీక్ష జరిపారు. ప్రతి సచివాలయం నుండి 9 మంది ట్రైనర్లు, ఆసక్తి గల అందరు ప్రజలను యోగా నేర్చుకొనుటకు సర్వే ద్వారా యాప్ రిజిస్టర్ చేయడం, బ్యానర్స్ ఏర్పాటు యోగా పోటీలు నిర్వహణ అంశాలపై అవగాహన కల్పించారు. సర్వేలో, ట్రైనర్ రిజిస్ట్రేషన్లో జిల్లాలో ప్రథమ స్థానంలో అల్లవరం మండలం ఉండటం పట్ల అందరినీ అభినందించారు.

ఈ మండలంలో పదోన్నతిపై పంచాయతీ కార్యదర్శులుగా జాయిన్ అయిన అనిల్ (గోడితిప్ప), మంగ దేవి (తాడికోన), చంద్ర శేఖర్ (తూర్పులంక)లను పరిచయం చేసి ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏఓ బి.లక్ష్మణరావు, కార్యదర్శులు రాజ్ మోహన్, కృష్ణ కుమార్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిని కబ్జాచేసి ఇంటిపన్నునే మార్చేశారు..!

## – జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు



**అమలాపురం, మేజర్‌న్యూస్** : బ్రతుకు బాగోక గ్రామంతరం వెళ్లిన వారి ఇంటిని కబ్జా చేయడమే కాదు.. పొజీషన్‌లో ఉండే సంబందిత భూ యజమానుల ఆమోదం లేకుండానే రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆపై ఏకంగా ఇంటిపన్ను పేరునే మార్చి ఆ ఇల్లు తనదేనంటూ బెదిరింపులకు పాల్పడుతున్న సంఘటనపై బాధితులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌లో తమకు జరిగిన అన్యాయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బాధితులు సానబోయిన శ్రీలక్ష్మి, ఆమె కుమారుడు కన్నీటి పర్యంతమయ్యారు. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అల్లవరం మండలం బెండమూర్లంక గ్రామానికి చెందిన సానబోయిన సత్యనారాయణ సర్వే నెం.676/1 లోగల 2.5 సెంట్లు భూమిని 2012లో ఇదే గ్రామానికి చెందిన కాంద్రేగుల సత్యనారాయణ భార్య సత్యవతి దగ్గర కొనుగోలు చేశాడు. సత్యనారాయణకు భార్య ముగ్గురు కుమారులుండగా భార్య, ఇద్దరు కుమారులు మృతిచెందారు. మరో కుమారుడు అసలు ఎక్కడ ఉంటున్నాడో కూడా తెలియని పరిస్థితి.. ఈ క్రమంలోనే మామ సత్యనారాయణతోపాటు రెండో కుమారుడు సురేష్(మృతుడు) భార్య శ్రీలక్ష్మి, మనువలతో కలిసి బెండమూర్లంకలో కొనుగోలు చేసిన ఇంటిలోనే ఉండేవారు. మామ సత్యనారాయణ కూడా మృతిచెందడంతో పరిస్థితి బాగోలేక శ్రీలక్ష్మి ఆ ఇంటికి తాళం వేసి పుట్టింటికి వెళ్లిపోయింది. కళ్లముందే ఇల్లు ఖాళీగా ఉండడంతో ఆ ఇంటిపై శ్రీలక్ష్మికి వరుసకు చినమామ అయ్యే కుక్కల నాగేశ్వరరావు కన్నుపడిందని తెలిపారు. దీంతో ఇదే అదనుగా భావించిన నాగేశ్వరరావు ఇంటికి రంగలు వేయించి అద్దెకు ఇద్దామని నమ్మబలికి ఇప్పుడు కబ్జాచేశాడని బాధితులు వాపోయారు. 2022–23 వరకు ఇంటి పన్ను తన మామ సానబోయిన సత్యనారాయణ పేరు మీదే ఉందని, తమ పరిస్థితి బాగోలేక 2023–24లో ఇంటిపన్ను కట్టలేదని, ఇప్పుడు కడదామని పంచాయతీకు వెళితే అసలు ఇల్లు మీ మామ సత్యనారాయణ పేరుమీదే లేదని, ప్రస్తుతం ఆ ఇంటి నెంబర్‌తో కుక్కల నాగేశ్వరరావు పేరుమీద 2024–25 సంవత్సరానికి కట్టి ఉందని పంచాయతీ కార్యదర్శి చెప్పాడని ఫిర్యాదులో తెలిపారు. దీంతో లబోదిబోమంటూ ఇంటికి వెళ్తే ఆ ఇంటితో మీకు అసలుసంబంధంలేదని ఇల్లు తనదేనని నాగేశ్వరరావు బెదిరిస్తున్నాడని కన్నీరుమున్నీరయ్యారు. తమ కుటుంభీకులు ఎవ్వరూ లేకుండానే ఇంటిని రిజిస్ట్రేషన్ చేయించుకుని పంచాయతీలో ఇంటి పన్నుపేరుకూడా మర్పించేసుకున్నాడని, ఆ ఇంటి వారసులుం తామే అయినప్పటికీ తమ అనుమతి లేనిదే రిజిస్ట్రేషన్‌తోపాటు ఇంటిపన్ను మార్చివేయడంపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు.

# లెప్రసీ రోగులకు జెఎస్‌ఎస్డబ్ల్యూ మినిస్ట్రీస్ మానవీయత

కాకినాడ,మేజర్‌న్యూస్ : కుష్టువ్యాధి గ్రస్తులు(లెప్రసీ)వారికి నెలవారి సాయం అందించే సేవా సంస్థ జెఎస్‌ఎస్డబ్ల్యూ మినిస్ట్రీస్ ప్రతీనెల నిత్యావసర వస్తువులు క్రమం తప్పకుండా అందిస్తోంది. కాకినాడలో సోమవారం సంస్థ వ్యవస్థాపకులు, ప్రెసిడెంట్ డాక్టర్ హానోక్ మే నెల కిట్లను లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 370 మందికి ఈ సాయం చేశారు. బియ్యం, కిరాణా నిత్యావసరాలతో పాటు ప్రతి ఆరు నెలలకు ఇచ్చే ఎంసిఆర్‌వి శాండల్ చెప్పల్స్ (మైక్రో సెల్యూలార్ రబ్బర్ జోళ్ళు), డాక్టర్స్ సూచించిన వారికి వీల్ ఛైర్స్ పంపిణీ చేశారు. డాక్టర్ గ్లోరీ శాంత, డాక్టర్ జాకబ్ సుందర్లు వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జెఎస్‌ఎస్డబ్ల్యూ మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ డాక్టర్ హనోక్ మాట్లాడుతూ కాకినాడ, పెద్దాపురం, రామచంద్రపురం, బొమ్మూరు, పెద్ద బ్రహ్మ దేవం, కాలేరు, అనపర్తి, నిడదవోలు, తుని, ప్రాంతాలకు చెందిన లెప్రసీ రోగులకు మూడు దశాబ్దాలకు పైగా వైద్య, సామాజిక సేవలు




అందిస్తున్నామన్నారు. కుష్ఠు వ్యాధి నివారణకు వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. సంస్థ ద్వారా వ్యాధి గ్రస్తుల అవసరాలు తీర్చేందుకు మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెఎస్‌ఎస్డబ్ల్యూ సిబ్బంది, కేడర్ పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాతో ఎమ్మెల్యేలకు ప్రతి రోజు రూ.10 లక్షలు రాబడి

## –త్వరలో ర్యాంప్‌ల వద్దకు అఖిలపక్ష పార్టీలు బృందం

## –సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు ఆరోపణ

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : పేరుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా చేస్తున్నామని చెప్తున్నారు గానీ అదంతా బోగస్ అని రాత్రి వేళల్లో అడ్డు అదుపు లేకుండా అక్రమ ఇసుక రవాణా వ్యాపారం సాగుతుందని గోదావరికి ఆనుకుని ఉన్న ప్రతి ఎమ్మెల్యేకు రోజుకు 10 లక్షల అక్రమ రాబడి వస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు విమర్శించారు. సోమవారం ఉదయం స్థానిక క్వారీ సెంటర్లో పార్టీ శాఖ బహిరంగ సభ టీ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు మాత్రమే ఇసుక రవాణా చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ చాలా ఇసుక ర్యాంపులలో ఈ ఆదేశాలను బేఖాతరు చేస్తూ తమ ఇష్టానుసారం కూటమి ఎమ్మెల్యే అనుచరులు ఇష్టానుసారం అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మైనింగ్ శాఖ చోద్యం చూస్తుందని మధు విమర్శించారు ఒకటన్ను ఇసుక 160 నుండి 170 రూపాయలు అమ్మకాలు జరపాల్సి ఉండగా టన్ను 270 నుండి 300 రూపాయలు వసూలు చేస్తున్నారని అలాగే ఒక లారీకి 18 టన్నుల ఇసుక రవాణా చేయాలి కానీ 30 నుండి 40 టన్నులు ఇసుకను అదనంగా రవాణా చేస్తూ అక్రమంగా వసూలు చేస్తున్నారని ఇవన్నీ ప్రతి రోజుకు 10 లక్షల రూపాయలు అక్రమంగా ఎమ్మెల్యేలకు అందుతుందని ఆయన ఆరోపించారు చాలాచోట్ల బాటసారి చార్జి అదనంగా లారీకి ?1000




వసూలు చేస్తున్నారని ఆయన తెలిపారు. వంగలపూడి, మురకలంక, పెరవలి, పెండ్యాల, కొవ్వూరు, తాళ్లపూడి, నిడదవోలు, కడియం, రాజమండ్రి ఈ ప్రాంతాలలో ఇసుకను దోచేస్తున్నారని ఆయన తెలిపారు త్వరలో దీనిపై అఖిలపక్ష పార్టీలతో ర్యాంపులలో పర్యటించి నిగ్గు తేలుస్తామని తుది నివేదికను జిల్లా కలెక్టర్కు అందజేస్తామని ఆయన అన్నారు ఇప్పటికైనా అక్రమ రవాణా ఇసుక ఆపకపోతే ర్యాంపుల వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని మధు హెచ్చరించారు. కొన్ని రాంపులలో పెద్దపెద్ద యంత్రాలను ఉపయోగించి పర్యావరణానికి తీవ్ర హాని చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు జిల్లా కార్యవర్గ సభ్యులు పి లావణ్య కే శ్రీనివాస్ పి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# భగవంతుని స్వరూపాలుగా తల్లిదండ్రులు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** నవ మోసాలు మోసి కని, పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను భగత్ స్వరూపాలుగా భావించి వారిని ఆదరించాలని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణరాజు పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నేడు పిల్లలు ధనర్జనే ధ్యేయంగా తల్లిదండ్రులను వృద్ధుల ఆశ్రమాల్లో చేరుస్తున్నారని అన్నారు. దీంతో మానవతా విలువలు తగ్గిపోతున్నాయని అన్నారు. వృద్ధాప్యంలో వారి మనస్తత్వం పసిపిల్లల మాదిరిగా ఉంటుందన్నారు. జ్ఞాపకశక్తి కూడా తగ్గడం సహజమని అన్నారు. ఈ వయసులో వారిని కించపరచకుండా గౌరవించాలని అన్నారు. పిల్లల ముందు వారిని తూలనాడటం, చిన్న బుచ్చడం తగదని బుద్ధరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ దాసరి శ్రీధర్, పి.వి.రాఘవరావు, సభ్యులు ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు, సూర్యనారాయణ, ఎం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధికై నీతి అయోగ్ అధిక ప్రాధాన్యత ఇవ్వాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** గ్రామీణ అభివృద్ధికి చేస్తున్న వ్యయం చాలా తక్కువగా ఉంటుందని ఈ రంగంపై నీతి అయోగ్ ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు.దేశ రాజకీయాలలో ఒక ప్రబల శక్తిగా ఎదిగిన ప్రధాని మోడీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న మన దేశాన్ని నాలుగవ శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా నిలిపారని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ నిరంతరం ప్రగతి మార్గంలో కొత్తపుంతలు తొక్కాలంటే ప్రధాని మోడీ అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దేశానికి సరైన సమయంలో లభించిన గొప్ప రాజర్షి ప్రధాని మోడీ అని అడబాల తెలిపారు.

# కడప మహానాడుకు బయలుదేరిన కాకినాడ సిటీ నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లు



**కాకినాడ, మేజర్‌న్యూస్** : కడప జిల్లా సికె దిన్నె వద్ద ఈ నెల 27, 28, 29 తేదీలలో జరిగే తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పసుపు పండగ మహానాడుకు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలతో కాకినాడ నుండి కడప మహానాడుకు తరలి వెళ్లారు. నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జెండా ఊపి బస్సులను కార్లను ప్రారంభించారు.ఆ సందర్భంగా మల్లిపూడి వీరు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల పసుపు పండగ మహానాడుకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిమంది కార్యకర్తలు తరలి వస్తున్నారని, 27 వ తేదిన రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలుపై చర్చించి పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని, 28వ తారీఖున తెలుగువారందరి ఆరాధ్య దైవం, యుగపురుషుడు, మహనీయులు నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా మహానాడు నందు ఘన నివాళులు అర్పించడం జరుగుతుందని, 29వ తేదిన సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.వారితోపాటుతుమ్మలరమేష్, ఎం.ఎ. తాజుద్దీన్, ఎస్.కె.రహీమ్,కొల్లాభక్తుల అప్పారావు, ఎ.వి.డి.మెంటారావ్, మల్లాడి గంగాధరం, బంగారు సత్యనారాయణ, మూగు రాజు, ఏరిపిల్లి రాము, ఓలేటి పాండురంగ, పొంగా బుజ్జి, బాలసాది రంగారావు, గుమ్మల్ల చిన్న, అంగాడి దుర్గారావు, పట్టా ధనలక్ష్మి, అమలకంటి బలరాం, కోడూరి పెద్ద, రెడ్డణం సత్తిబాబు, చింతపిల్లి తాతారావు, సయిద్ అలీ, తెప్పల రామలింగేశ్వర రావు, పెదపూడి కుమార్, గెడ్డం పూర్ణ చంద్రశేఖర్, వాసంశెట్టి చిట్టప్ప, పెరుమల్ల బలరాం, పాలిక నాని తదితరులు తరలివెళ్లారు.

## సినీ పరిశ్రమ మనుగడకు

# ప్రభుత్వం సహకారం అవసరం

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలకు అండగా ఉంటాం.. సంపూర్ణ సహకారం అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమని వెల్లడి
- థియేటర్ల బంద్ వ్యవహారంపై హెూంశాఖ విచారణ కొనసాగుతోంది.. నివేదిక రాగానే వివరాలు వెల్లడిస్తామని స్పష్టం
- అందరికీ ఆమోదయోగ్యంగా నూతన ఫిల్మ్ పాలసీ.. సినీ రంగ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి
- తాము కేవలం విచారణ మాత్రమే చేయమన్నాం.. అరెస్ట్ చేయాలని ఎక్కడా చెప్పలేదు
- సినిమా పరిజ్ఞానం లేనివారు అజ్ఞానంతో విమర్శిస్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదని మాజీ మంత్రిపై ఆగ్రహం
- వక్రభాష్యాలు చెప్పేవాళ్లు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితువు
- గత ప్రభుత్వంలో సినిమావాళ్లను వేధించారు.. కూటమి ప్రభుత్వం వచ్చాక సినీరంగాన్ని ప్రోత్సహిస్తున్నామని వెల్లడించిన మంత్రి దుర్గేష్



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** సినీ పరిశ్రమ మనుగడకు ప్రభుత్వం సహకారం అవసరమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరంలోని హుకుంపేట క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సినీ రంగంలో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలపై మంత్రి దుర్గేష్ పలు వివరాలు వెల్లడించారు. సినిమా పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని స్పష్టంగా వివరించారు. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు అందరూ కలిసి కట్టుగా వస్తే ఎవరికీ ఇబ్బంది లేకుండా సంపూర్ణంగా న్యాయం చేసేందుకు, అనుకూలంగా నిర్ణయాలు తీసుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సినీ ప్రముఖులు కలవాలన్నది తమ ఉద్దేశం కాదని, కలిసినా కలవకపోయినా సినీ రంగంపై తాము కక్ష సాధించబోమన్నారు. సినిమాకు సంబంధించిన అనుమతులు, టికెట్ రేట్ల నిర్ణయాల్లో తక్షణ స్పందనతో పరిశ్రమకు మద్దతు అందిస్తున్నామని తెలిపారు. చిత్రపరిశ్రమ అభివృద్ధికి నూతన ఫిల్మ్ పాలసీ రూపొందించడంపై కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. జూన్ 1 నుండి థియేటర్లు మూసివేయాలన్న నిర్ణయంపై హెూంశాఖ ప్రధానకార్యదర్శి నేతృత్వంలో విచారణ జరుగుతోం దని, హెూం శాఖ విచారణ అనంతరం నివేదిక అందించిన తర్వాత వాస్తవాలు వెల్లడిస్తామన్నారు. జూన్12నవిడుదలకానున్న "హరిహర వీరమల్లు" చిత్రం విషయంలో ఈ తరహా సంక్షోభాలు ఎందుకు వస్తున్నాయో వాస్తవాలు వెలికితీస్తామన్నారు.

**-సినీ రంగ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి**

సినీ రంగం అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఎంతో కృషి చేస్తున్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు. సినిమా తీయడం కోసం వేలాది మంది కృషి చేస్తారని, వందలాది మంది దీనిపై ఆధారపడుతున్నారన్న అంశం దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు సినిమా టికెట్ల రేట్ల పెంపుకు సహకరిస్తూనే ఉన్నామన్నారు. సినిమా షూటింగ్‌లకు త్వరితగతిన అనుమతులు జారీ చేస్తున్నామన్నారు. సినిమా టికెట్‌పై రూపాయి పెంచితే ప్రభుత్వానికి 25 పైసలు జీఎస్టీ వస్తుందన్నారు.

**- వైసీపీ మాజీమంత్రి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి.. పిచ్చి ప్రేలాపనలు తగదు**

సినీ ప్రముఖులు ప్రభుత్వాన్ని కలవలేదని తాము ఎప్పుడైనా పరిశ్రమకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నామా అని ప్రశ్నించారు. డీజీపీని తామేదో అరెస్ట్‌లు చేయమన్నామని వక్రభాష్యాలు చెప్పేవాళ్లు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితువు పలికారు. సినిమా విడుదల సమయంలోఇలాంటి వాతవరణం ఏంటని ప్రశ్నించా మన్నారు. తాము కేవలం విచారణ మాత్రమే చేయమన్నామని, అరెస్ట్ చేయాలని ఎక్కడా చెప్పలేదని స్పష్టతనిచ్చారు. తద్వారా భవిష్యత్ లో స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్లడమే తమ ఉద్దేశమన్నారు. సినిమా విషయాలపై పరిజ్ఞానం లేకుండా అజ్ఞానంతో మాట్లాడటం సరికాదని తెలిపారు. జంతు సమాన మూర?త్వానికి నమూనా అని ఈ సందర్భంగా జంద్యాల వ్యాఖ్యలను ఉదహరించారు.

**-సినీ రంగంపై కక్ష సాధింపు చర్యలు ఉండవు**

సినిమా అనే రంగాన్ని తాము ఉన్నతంగా చూస్తామన్నారు. అది ప్రజలకు వినోదాన్ని కలిగించే మాధ్యమంగా భావిస్తున్నామన్నారు. అంతేతప్ప గత ప్రభుత్వంలా తాము సినిమా హీరోలను, సినీ పెద్దలను కించపరమన్నారు. సినీ రంగంపై కక్ష సాధింపు చర్యలు తీసుకోబోమని స్పష్టతనిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సినీ రంగ ప్రముఖులతో సమావేశాన్ని నిర్వహించిన విషయం గుర్తుచేశారు. సినీ రంగ సమస్యలను పరిష్కరించేందుకు తాము కట్టుబడి ఉంటామని భరోసానిచ్చామన్నారు.

**-రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయం పునరుద్ధరణ కూటమి ప్రభుత్వ సమిష్టి విజయం**

తెలుగుభాషపై ఉన్న మక్కువతో నాటి సీఎం ఎన్టీఆర్ తెలుగు విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేశారని మంత్రి దుర్గేష్ ఆ ప్రస్థానాన్ని వివరించారు. అందుకు ప్రస్తుత ఎమ్మెల్యే గోరంట్లబుచ్చయ్య చౌదరి సహకరించారన్నారు. ప్రస్తుతం రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయం పునరుద్ధరణ అంశాన్ని కేబినెట్ దృష్టికి, సీఎం, డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి దృష్టికితాను తీసుకెళ్లానన్నారు.

ఇందులో సహజంగానే స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం ఉంటుందన్నారు. నిర్ణయం వచ్చిన వెంటనే కేబినెట్ కు సైతం ధన్యవాదాలు తెలిపామన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం పునరుద్ధరణ కూటమి ప్రభుత్వ సమిష్టి విజయంగా భావిస్తున్నామన్నారు.

## ఆంధ్ర కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో

# రఘుపతి వెంకటరత్నం నాయుడు వర్ధంతి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రముఖ సంఘసంస్కర్త, విద్యావేత్త రఘుపతి వెంకటరత్నం నాయుడు 86వ వర్ధంతి సందర్భంగా ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జిల్లా క్రీడా మైదానం వద్ద గల వెంకటరత్నం నాయుడు విగ్రహం వద్ద ఆంధ్ర కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో సంఘ గౌరవ అధ్యక్షులు బసవా ప్రభాకరరావు, ప్రధాన కార్యదర్శి చిట్నీడి శ్రీనివాస్ లు ఘనంగా విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రఘుపతి వెంకటరత్నం నాయుడు మద్రాసు యూనివర్సిటీ తొలి తెలుగు వైస్ ఛాన్సలర్‌గా చేసిన విద్యావేత్త అని కొనియాడారు. పి.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్‌గా తొలిసారిగా మహిళలకు ప్రవేశం కల్పించి చరిత్ర సృష్టించారని తెలిపారు. ఆంధ్రలో బ్రహ్మ సమాజ స్థాపకులుగా నిలిచి సమాజంలో దురాచారాలపై రాజీలేని పోరాటం నడిపారన్నారు. ఎందరో అనాథలను ఆదరించి, విద్యాబుద్ధులు నేర్పిన రఘుపతి వెంకటరత్నం నాయుడు ధన్యజీవి అని కొనియాడారు. నేటితరం రఘుపతి వెంకటరత్నం నాయుడు స్ఫూర్తితో సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు సలాది మూర్తి, కోశాధికారి రంగనాయకులు, కార్యవర్గ సభ్యులు ముమ్మిడి వెంకట సత్యనారాయణ, దామశెట్టి శ్రీనివాస్, గొల్లపల్లి లక్ష్మణరావు, అడబాల సత్యనారాయణ, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ఆర్.రాజా, కర్ణసుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ దాడులలో 15 లీ. నాటుసారాయి స్వాధీనం



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని జగ్గంపేట, గండేపల్లి మండలాలో దాడులు జరపగా, జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామంలో నాటు సారా అమ్ముతున్న ఒక మహిళను అరెస్టు చేసి, 15లీ. నాటుసారా స్వాధీనపరచుకోవడం జరిగిందని ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. అలాగే గండేపల్లి మండలం నీలాద్రిరావుపేటలో ఒక వ్యక్తి నుండి 1 లీ. సారాయి స్వాధీనపరచుకుని నిందితులిద్దరిని పెద్దాపురం మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు సిఐ అర్జునరావు తెలిపారు. దీనిలో భాగంగా పాత కేసులలో తప్పించుకు తిరుగుతున్న ఆరుగురు సారాయి ముద్దాయిలను కోర్టులో హాజరుపరచడం జరిగిందని సిఐ తెలిపారు. ఎవరైనా అక్రమ సారాయి అమ్మిన, తయారుచేసిన, ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, సిఐ అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై ప్రసాదరావు, మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు గ్రామానికి చెందిన కుంపట్ల పెద వీరన్న, తండ్రి వెంకటేశ్వరరావు, వయస్సు: 24 సం. లు అను అతను ఎలక్ట్రికల్ పనులు చేసుకుంటూ జీవిస్తున్నట్లు మే 25 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం కాకరపర్రు గ్రామంలో ఎలక్ట్రికల్ పని ఉందని తన మోటార్ సైకిల్‌పై వెళ్లి తిరిగి రాత్రి సుమారు 10.30 నిమిషములకు కాకరపర్రు నుంచి తీపర్రు తన ఇంటికి వెళ్ళుచుండగా వేదుల రామ్మూర్తి గారి ఆశ్రమం వద్దకు వచ్చేసరికి ఒక లారీ రోడ్డుపై ఎటువంటి సిగ్నల్ మరియు ఇండికేషన్ లేకుండా లారీని రాంగ్ పార్కింగ్ చేసి అనంతరం బయలుదేరుతూ ఎటువంటి సిగ్నల్స్ ఇవ్వకుండా అజాగ్రత్తగా సడన్ గా రోడ్డు మధ్యలోకి రావడంతో మృతుడు తన మోటార్ సైకిల్ ను పై వెళ్తూ ప్రమాదవశాత్తు లారీ వెనక వైపు బలంగా గుద్దినట్లు తలకు బలమైన రక్తం గాయం అయ్యి అక్కడక్కడ చనిపోయినట్లు మృతుని తండ్రి అయిన కుంపట్ల వెంకటేశ్వరరావు రిపోర్టు పై పెరవలి ఎస్.ఐ యం. వేంకటేశ్వర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కానూరు పశువైద్యశాల వద్ద సబ్సిడీ పశువుల దాణా పంపిణీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు పశువుల ఆసుపత్రి క్లస్టర్ నందు మే 26వ తేదీ సోమవారం సమీకృత పశువుల దాన 50% సబ్సిడీపై రైతులకు కానూరు పరిధిలో గల నడిపల్లి,కానూరు, అగ్రహారం,ఉసులుమర్రు గ్రామాలకు నాలుగు టన్నుల 500 కేజీల దానాను రైతులకి పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమమునకు నడిపల్లి గ్రామ సర్పంచ్ బీర సత్యవేణి రాజు కానూరు సర్పంచ్ భావనమధు పూర్ణచందు, పెరవలి పశు వైద్యాధికారి డాక్టర్ వానపల్లి చరణ్ ఫణీంద్ర, స్థానిక నాయకులు రమేష్, సంజయ్,శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.